క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మాట్లాడినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గురువారం గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్‌ను కలిసి సన్మానించారు. పాత గ్రామ పంచాయతీ భవనం స్థానంలోనే కొత్త గ్రామ పంచాయతీ భవనం నిర్మించేలా చూడాలని, గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు కవిత, పుష్పలత, చందన పలువురు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



రామడుగు: రామడుగు ఎస్సై తోట తిరుపతిని గురువారం మండలంలోని బీజేపీ నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, భాస్కరాచారి, ఎల్లయ్య, శ్రీనివాసాచారి, వెంకటేష్, లింగయ్య, లక్ష్మణాచారి, మల్లేశం పలువురు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

శంకరపట్నం: కమీషన్లు పెంచినందుకు సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటాలకు మండంలోని కేశవపట్నంలో గురువారం రేషన్‌డీలర్లు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పర్శరాములు, సుధాకర్, మొగిళి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న మల్యాల రాకేశ్

హుజూరాబాద్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేశ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. అనంతరం నగర కార్యదర్శిగా గోస్కుల అజయ్‌ని నియమించారు. సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శులు రాజుకుమార్, నగేశ్, ఆరీఫ్, సచిన్, నగర ఉపాధ్యక్షులు రాయుడు, యశ్వంత్,అరుణ్,వేణు, నగర ఎస్ఎఫ్‌డీ కార్యదర్శి సత్యనారాయణ, కోకన్వీనర్ ప్రణయ్, టెక్నికల్ సెల్ కన్వీనర్ పూర్ణరెడ్డి, హాస్టల్స్ కన్వీనర్ గడ్డం విజయ్, నగర కార్యవర్గ సభ్యులు శివ కార్తీక్, అజయ్ కుమార్, రాహుల్, సోను, గణేశ్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

‘అల్ఫోర్స్’లో ఎగ్ డే



మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్‌లో గురువారం ఎగ్ డే, హరిత హారం నిర్వహించారు. ఈసందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కోడిగుడ్డు తినాలని అప్పుడే మంచి పోషకాలతో కూడిన ఆహారం అందుతుందని, అలాగే ప్రతి ఒక్కరూ హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటాలని కోరారు. హెచ్‌ఎం, టీచర్లు పాల్గొన్నారు.

రోడ్డు పూర్తయితే కష్టాలు తీరినట్టే

- గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు
- అధికార, ప్రతిపక్షాలకు రాజకీయ రహదారి
- కొన్నాళ్లుగా నాయకుల మధ్య రగడ
- ఎట్టకేలకు నిర్మాణ పనులకు శంకుస్థాపన



ఇటీవల వర్షాలకు గుండ్లపల్లి- గునుకుల కొండాపూర్ గ్రామాల మధ్య కోతకు గురైన రోడ్డు



గన్నేరువరం వద్ద రోడ్డుపై నుంచి వరద ఉధృతి(ఫైల్)

గన్నేరువరం: గత కొన్ని నెలలుగా గుండ్లపల్లి స్టేజీ నుంచి మండలకేంద్రం గన్నేరువరం మీదుగా రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామం వరకు 21 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో రోడ్డుపై ప్రయాణానికి ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో గతేడాది నుంచి ఇటీవల యువజన సంఘాలు, ప్రతిపక్షాలు ధర్నా, రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో అధికార పార్టీ, ప్రతిపక్షాల మధ్య రాజకీయ రహదారిగా మారింది. సభలు, సమావేశాలతో హోరెత్తించారు. అధికార పార్టీ నాయకులు ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు పూర్తయితే ప్రజలకు రవాణా కష్టాలు తీరనున్నాయి.

ఇదీ పరిస్థితి...

- మండలాల విభజనలో భాగంగా 2016 అక్టోబర్‌లో 13 గ్రామ పంచాయతీలతో గన్నేరువరాన్ని మండల కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేశారు. అటు తరువాత మరో మూడు గ్రామ పంచాయతీలను కలిపారు.
- మండలం ఏర్పాటు సమయంలో గుండ్లపల్లి స్టేజీ నుంచి మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హామీ ఇచ్చారు.
- ఏడేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రతిపక్షాలు, యువజన సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు.
- గన్నేరువరం నుంచి కరీంనగర్‌కు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రాధాన్యత ఏర్పడింది.
- రోడ్డు పనులు పూర్తియితే చిగురుమామిడి, హుస్నాబాద్, కోహెడ, బెజ్జంకి మండలాల ప్రజలు పుణ్యక్షేత్రం వేములవాడకు వెళ్లడానికి అనుకూలంగా ఉండనుంది.
- మండలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిగితే ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయి.
- రూ. 71 కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా గుండ్లపల్లి స్టేజీ నుంచి గునుకులకొండాపూర్ వరకు మట్టి రహదారితో ఇబ్బందులు పడుతుండటంతో త్వరలో పనులను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తున్నారు.
- గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు రహదారి నిర్మాణ సమయంలో నివాస గృహాలతో వివిధ అవాసాల ప్రజలకు ఇబ్బందులు తప్పేటట్లు లేదు. ప్రస్తుతం ఉన్న రహదారికి ఇరుపక్కల ఉన్న ఇళ్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గునుకులకొండాపూర్, జంగపల్లి, మాదాపూర్, గన్నేరువరం, చొక్కారావుపల్లె గ్రామాల్లో ఇళ్ల తొలగింపు తప్పనిసరి.
- రహదారి నిర్మాణం పూర్తయితే గుండ్లపల్లి, గన్నేరువరంలో సెంట్రల్ లైటింగ్, గునుకుల కొండాపూర్ మూలమలుపు నెహ్రూ చౌరస్తాతో పాటు జంగపల్లి ఎక్స్ రోడ్డులో వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేయనున్నారు.
- గుండ్లపల్లి-గునుకులకొండాపూర్ గ్రామాల మధ్య లోలెవల్ కల్వర్టు, జంగపల్లి- హన్మాజిపల్లె, గన్నేరువరం- చొక్కారావుపల్లె గ్రామాల పెద్ద చెరువు మధ్య హై లెవల్ బ్రిడ్జి నిర్మించనున్నారు.
- రహదారి విస్తరణలో నివాస గృహాలు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం పథకాన్ని వర్తింపజేస్తామని సహకరించాలని శంకుస్థాపన సమయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వెల్లడించారు.

త్వరగా పూర్తి చేయాలి



డబుల్ రోడ్డు నిర్మాణ పనులకుశంకుస్థాపన చేయడం హర్షనీయం. కానీ పనులు త్వరగా చేపట్టిన పూర్తి చేయాలి. ప్రజలకు రవాణా సౌకార్యం కల్పించాలి. ప్రధాన రహదారి కావడంతో ప్రస్తుతం ఉన్న రహదారిపై ప్రజలు రాకపోకలకు అనేక అవస్థలు పడుతున్నారు.

– శ్రీశైలం, చొక్కాలపల్లె

ప్రజలు సహకరించాలి



నివాస, ఇతర అవాసాల ప్రజలు డబుల్ రోడ్డుకు సహకరించాలి, అప్పుడే త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం పథకం వర్తింపజేస్తాం. రహదారి పూర్తయితే ప్రజలకు రవాణా కష్టాలు, ఇబ్బందులు తొలిగిపోతాయి.

– మాడుగుల రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ



తనిఖీ చేస్తున్న అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌ను గురువారం అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. శాంతి భద్రతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బ్లూకోల్ట్స్ పోలీసుల విధులు, రిసెప్షన్, సిబ్బందితో మాట్లాడి సూచనలు చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై లక్ష్మారెడ్డి, ఏఎస్సైలు వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం



ఉత్తర్వులు అందుకుంటున్న వార్డు అధికారులు

చొప్పదండి: మున్సిపాలిటీలోని తొమ్మిది వార్డులకు గ్రామ రెవెన్యూ సహాయకులు నియామకం అయ్యారని, గురువారం విధుల్లో చేరారని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు. విద్యార్హతను బట్టి జూనియర్ సహాయకులు, వార్డు అధికారులు, హెల్పర్లుగా, లష్కర్లుగా రెవెన్యూ, పురపాలక, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖల్లో విలీనం చేశారని తెలిపారు. జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో 74 మందిని కేటాయించగా చొప్పదండికి తొమ్మిది మందిని కేటాయించారని తెలిపారు.

పొరండ్ల, మక్తపల్లిలో ఎమ్మెల్యే పర్యటన



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మండలంలోని పొరండ్ల, మక్తపల్లి గ్రామాల్లో పర్యటించారు. సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మృతి చెందినవారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పర్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చిందం చంద్రమౌళి అనారోగ్యానికి గురై హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి రాగా పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతి రెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు పాశం అశోక్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు



చొప్పదండిలో క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, ఎంపీపీ రవీందర్, తదితరులు

చొప్పదండి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వందపడకల ఆసుపత్రిగా మార్చుతున్నామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. ఈమేరకు అసెంబ్లీలో లేవనెత్తిన ప్రశ్నకు వైద్య ఆరోగ్య మంత్రి రూ.37.50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ నిధులతో ఆసుపత్రిలో మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో గురువారం ప్రజాప్రతినిదులు పాలాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, ఎంపీపీ రవీందర్, విజయలక్ష్మి, మాడూరి శ్రీనివాస్, కొత్త గంగరెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్ పీహెచ్‌సీని ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో వసతులు మెరుగవుతాయని జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడారు. ఆసుపత్రికి వస్తున్న రోగులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక కృషి చేశారని ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఆడెపు రమెష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో దళితులకు అన్యాయం



మాట్లాడుతున్న సత్యనారాయణ

మానకొండూర్: తెలంగాణ ప్రభుత్వంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్‌లో పార్టీ ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు, దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, దళితబంధుతో మోసగిస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పథకాల ఆశచూపిస్తున్నారని, బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, అశోక్, కొంరయ్య, చంద్రయ్య, చంద్రయ్య, ఉప సర్పంచ్ కుమార్, సురేశ్, సంతోశ్, బాబు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన



మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి, పచ్చునూర్ గ్రామాల్లో గురువారం ఈవీఎంల పనితీరు, ఓటుహక్కు వినియోగంపై మహిళలకు, రైతులకు ఎన్నికల సిబ్బంది అవగాహన కల్పించారు. బీఎల్‌వోలు మమత, మంజుల, రాజమణి, నోడల్ ఆఫీసర్ యూనీష్‌పాషా పాల్గొన్నారు.

✦ మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదు

శంకరపట్నం: మండలంలోని కాకతీయ ప్రధాన కాలువ నుంచి జేసీబీతో మట్టి అక్రమంగా తవ్వుతున్నారని రెవెన్యూ అధికారులకు గురువారం టీటీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. వెంచర్లకు అనుమతులు లేకుండానే మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారని సీనియర్ అసిస్టెంట్ శ్రీలతకు విన్నవించారు. కాలువకు గండ్లు పడే ప్రమాదం ఉందని, మట్టి తరలింపును నిలిపేయాలని కోరారు..

✦ అంత్యోదయకార్డులు మంజూరు చేయాలని వినతి

శంకరపట్నం: అర్కండ్ల గ్రామంలోని నిరుపేదలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని తహసీల్దార్ సమ్మయ్యకు గురువారం సర్పంచ్ అనిత వినతిపత్రం అందించారు.

✦ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పాస్టర్లు

జమ్మికుంట: రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు నూతనంగా నియామకమయ్యారు. హుజూరాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ ప్రెసిడెంట్ టి.జాషువా ఆధ్వర్యంలో పాస్టర్లు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

✦ నిరాధార ఆరోపణలు చేయొద్దు

గన్నేరువరం: దళితబంధు పథకంపై ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని బుడగ జంగాల నాయకులు అన్నారు. మండలకేంద్రంలో గురువారం మాట్లాడారు. పేదల సంక్షేమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, అభివృద్ధిని ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

✦ మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వీణవంక: ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన పొన్నం రాజు ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి వీణవంక మండల కేంద్రానికి చెందిన ట్యూరిటీ సీఈవో పాడి ఉదయానందన్ రెడ్డి రూ.ఐదువేలు అనుచరులతో కుటుంబ సభ్యులకు అందించారు.

✦ మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మానకొండూర్: మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందినవారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ గురువారం పరామర్శించారు. వెంట ఉపసర్పంచ్ తాళ్ల కుమార్, రమేష్, తడకపల్లి నారాయణ, బొల్లం అనిల్, అంజయ్య, రమేశ్, ఉన్నారు.

✦ సిర్సపల్లిలో ఉచిత వైద్యశిబిరం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామంలో గురువారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య నిపుణులు సంధ్యారాణి రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్, బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

వేగురుపల్లి, ఊటూర్, పచ్చునూర్ గ్రామాల్లో..

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి, ఊటూర్, పచ్చునూర్ గ్రామాల్లో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. నాలుగు వందలకుపైగా పశువులకు పరీక్షలు, టీకాలు, మందులు పంపిణీ చేశారు. గాలికుంటు, ముద్దచర్మ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. సర్పంచ్ సుదర్శన్, సెక్రెటరీ మానస, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ అరవింద్ పాల్గొన్నారు.

✦ బీజేపీ నాయకుడికి కన్నీటి వీడ్కోలు...

తిమ్మాపూర్: బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తమ్మిశెట్టి మల్లయ్య గుండెపోటుతో బుధవారం మృతిచెందగా స్వగ్రామం మక్తపెల్లిలో గురువారం నిర్వహించిన అంత్యక్రియలకు పార్టీ కార్యకర్తలు, ఇతరపార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు. అన్నిరాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా పేరు సంపాదించుకొన్నాడని పలువురు గుర్తుచేశారు.

✦ ఇంటి ఆవరణలోకి కొండచిలువ

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన పాక కనకయ్య అనే వ్యక్తి ఇంటి ఆవరణలోకి గురువారం కొండచిలువ వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు కొండచిలువను చంపేశారని, ఊరి చుట్టూ ఉన్న గుట్టల నుంచి వచ్చిందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి



ధర్నా చేస్తున్న బీజేపీ దళిత మోర్చా నాయకులు

చొప్పదండి: అర్హులందరికీ దళితబంధు అందించాలని బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం చొప్పదండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు. దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండిలోని తెలంగాణ చౌరస్తా నుంచి డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు. అనంతరం గేటు ముందు ధర్నా చేశారు. అబద్ధపు హామీలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేస్తోందని విమర్శించారు. దళితబంధు, మూడెకరాల భూమి పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో బత్తిని ప్రశాంత్, పెరుక శ్రావణ్, బత్తుల లక్ష్మీనారాయణ, చేపూరి సత్యనారాయణ, వడ్లూరి సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు శనిరపు రవి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా పిలుపు మేరకు దళితులపై బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన గుండాల దాడులకు నిరసనగా గురువారం బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం మాట్లాడుతూ... హైదారాబాద్‌లోని మలక్‌పేట్‌లో సోలంకి విజయ్ సతీమణిని ఎంఐఎం పార్టీకి చెందిన గుండాలు వేధిస్తే పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో మనస్తాపానికి గురై విజయ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం స్పందించాలని బాధితులకు న్యాయం చేయాలని, దళితులపై వివక్ష చూపుతున్న పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేశ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేశ్‌ఠాగూర్, ఇల్లందుల శ్రీనివాస్, ఠాకూర్ రాకేశ్, రామస్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ, జెడ్పీటీసీ, ఎస్సై

గన్నేరువరం: యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ ఇంద్రసేనారెడ్డి, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని హన్మాజీపల్లె గ్రామంలో సీపీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కళాజాత నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు, దోపిడీలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మూఢనమ్మకాలు నమ్మొద్దని, మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితులు కావొద్దని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఎస్సై నరసింహారావు తెలిపారు. వాహనాల నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, ట్రాఫిక్‌రూల్స్ అతిక్రమిస్తే ఈ చలాన్ ద్వారా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న, ఆర్‌ఎస్‌ఎస్ మండల కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తీగల మోహన్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, సుధాకర్, ఏఎస్సై లక్ష్మీనారాయణ, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అర్చక సంఘం కార్యవర్గం



నియామకపత్రం అందిస్తున్న వెంకటాద్రిస్వామి

చిగురుమామిడి: చిగురుమామిడి మండల ధూపదీప నైవేద్య ఆలయాల సంఘం ఎన్నికలు గురువారం స్థానిక శివాలయంలో నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఆకవరం శివప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గుల్ల రాజన్నశర్మ, ప్రధానకార్యదర్శిగా చిగురాల వంశీకృష్ణ, సహాయకార్యదర్శిగా బండోజు సదానందం, కోశాధికారిగా గంగు నాగేశ్వరశర్మ, ప్రచారకార్యదర్శిగా శ్రీనివాసస్వామి, కార్యవర్గ సభ్యులుగా పెండోట రత్నయ్యచారి ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షుడు తిరునగరి వెంకటాద్రిస్వామి తెలిపారు. ఎన్నికల్లో ఆయన వెంట మానకొండూర్ మండల అధ్యక్షుడు దేవరాజు ఆంజనేయశర్మ ఉన్నారని చెప్పారు.

ఆలయానికి విరాళం



చొప్పదండి: విరాళం అందిస్తున్న యాదగిరి

చొప్పదండి: మండలంలోని చాకుంట గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బీరయ్య ఆలయానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బండపల్లి యాదగిరి గురువారం రూ. 10 వేల విరాళం అందించారు. దేవాలయాల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కార్యక్రమంలో రాయుడు, బీరయ్య, తిరుపతి, పోచయ్య, అంజయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయాలి

గంగాధర: ఇటీవల భారీ వర్షాలకు నియోజకవర్గంలోని రోడ్లు దెబ్బతిన్నాయని, మరమ్మతులు చేయడం లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. రోడ్లు, బ్రిడ్జీలు దెబ్బతినడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం మధురానగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు మనోహర్, రాజిరెడ్డి,స్వామి, చక్రపాణి, లక్ష్మీనారాయణ, వీరేశం, కరుణాకర్, యగ్నేశ్, కుమారస్వామి, హైమత్‌రవి రోహిత్‌రెడ్డి తదితరులున్నారు.